# పులుమామిడిలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

- పులుమామిడిలో పాండు-వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ దేవతల బోనాలు
- డోలు వాయిద్యాలు, పోతురాజుల నాట్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి
- మహిళలు నిష్ఠతో బోనాలు మోసి అమ్మవార్లకు సమర్పించారు
- మంచి వర్షాలు, సమృద్ధిగా పంటలు పండాలని ప్రార్థించారు



ఇది కద నిజం, పులుమామిడి : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం పులుమామిడి గ్రామంలోని 1వ వార్డులో బోనాల పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. గవ్వల పాండు-వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ దేవతలైన పోచమ్మ, ఉరడమ్మ, మైసమ్మ, ఎల్లమ్మల ఉత్సవాలు కన్నుల పండువగా సాగాయి. స్థానిక ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, సంప్రదాయ డోలు వాయిద్యాల మోతలు, ఉత్సాహభరితమైన పోతురాజుల నాట్యాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన పోతురాజులు పశువుల కాపరుల భద్రతకు, గ్రామానికి రక్షణగా నిలుస్తారనే నమ్మకంతో చేసిన విన్యాసాలు భక్తులను ఎంతగానో అలరించాయి. గ్రామంలోని ప్రధాన వీధులన్నీ భక్తుల కోలాహలంతో, ఉత్సాహభరితమైన ఊరేగింపులతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మహిళలు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేపట్టి, నైవేద్యంగా బోనాలను సిద్ధం చేశారు. రంగురంగుల పువ్వులు, పసుపు, కుంకుమ, వెలిగించిన ప్రమిదలతో అలంకరించిన బోనం కుండలను తలపై మోస్తూ భక్తిశ్రద్ధలతో ఆలయానికి తరలివచ్చారు. పోచమ్మ దేవికి వండిన అన్నం, బెల్లం, పెరుగులతో కూడిన బోనాన్ని నైవేద్యంగా సమర్పించి, తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులకు అధిక దిగుబడులు రావాలని భక్తులు అమ్మవార్లను వేడుకున్నారు. అలాగే తమ కుటుంబాలు, గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, చల్లగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీస్సులు అందుకున్నారు.

# పరిస్థితి మెరుగుదలతో కాకివాగు వంతెనపై రాకపోకలు పునరుద్ధరణ



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మనగర్--పిట్లం మధ్యనున్న కాకివాగు వంతెనపై గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు కొంతసేపు వరద నీరు ప్రవహించింది. దీంతో పరిస్థితిని ఆర్డీవో, తహసీల్దార్ కలిసి పరిశీలించారు. ప్రస్తుతం నీటి మట్టం తగ్గడంతో వంతెనపై తేలికపాటి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. భారీ వాహనాల రాకపోకలను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేస్తూ, ముందుజాగ్రత్తగా రహదారిపై ట్రాక్టర్‌ను ఏర్పాటు చేశారు. వంతెన శిథిలావస్థలో ఉన్నట్లు గుర్తించిన ఆర్డీవో, దాని పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆర్‌అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజినీర్‌ను ఆదేశించారు. తర్వాత కంబాపూర్ గోధుమెగాం గ్రామాల మధ్య ఉన్న కాకి వాగు వంతెన వద్దకు వెళ్లి ఆర్డీవో రవీందర్ రెడ్డి తహసిల్దార్ మహేందర్ పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# వెంకట్ సాయినగర్ కాలనీలో ఘనంగా శ్రీ మైసమ్మ అమ్మవారి 4వ వార్షికోత్సవ వేడుకలు






ఇది కద నిజం :రామంతపూర్ బగాయత్ వెంకట్ సాయినగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవాలయంలో అమ్మవారి 4వ, వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, అమ్మవారి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్యాల బాలయ్య, రాచమల్ల రమేష్, సికినమెట్ల ప్రభులింగం, సర్వసత్తయ్య యాదవ్ గోపాల్ అన్న సి. హెచ్, నరసింహులు ఎం , ఐలేష్ యాదవ్ ఎం , రమేష్ యాదవ్ మురళి ఎం , శివ యాదవ్ శ్రీనివాస్ చందన్ సింగ్ యాదమ్మ రాజు చంద్రయ్య బి, రాజు యాదవ్ సి. హెచ్, సత్యనారాయణ ఎం ,సారయ్య శంకర్ ఎస్ ,అనిల్ సి. హెచ్. గణేష్, ఆర్ . శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల వేళ అప్రమత్తం

## మురికి కాలువల శుభ్రత పనులు ముమ్మరం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : భారీ వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పిట్లం మండల కేంద్రంలో మురికి కాలువల శుభ్రత పనులను ముమ్మరం చేశారు. ఈ పనులను ఎంపీడీవో సాయన్నతో కలిసి పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పరిశీలించి, కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొని శుభ్రత పనులను వేగవంతం చేశారు. ప్రజలు చెత్తను మురికి కాలువల్లో వేయకుండా పరిశుభ్రత పాటించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రేమావతిపేట్ శ్మశానవాటిక రోడ్డులో ప్రమాదకర చెట్ల కొమ్మల తొలగింపు

## వైస్సార్సీపీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల సందీప్ రెడ్డి స్వయంగా కార్మికులతో కలిసి పనుల్లో పాల్గొన్నారు

ఇది కద నిజం,ప్రేమావతిపేట్: ప్రేమావతిపేట్ మహంకాళి దేవాలయం నుండి ఎక్స్‌టెన్షన్ రోడ్ మీదుగా శ్మశానవాటిక వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని శ్రమదానంతో చేపట్టినట్లు వైఎస్సార్సీపీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల సందీప్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి శ్రీకారం చుట్టిన ఆయన, స్వయంగా జీహెచ్ఎంసీ కార్మికులతో కలిసి ఈ పనుల్లో పాల్గొని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటేనే ఏ సమస్యనైనా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. మనం ఇంట్లో కూర్చొని కేవలం అధికారులను, వ్యవస్థలను విమర్శిస్తే పనులు పూర్తి కావని ఏనుగుల సందీప్ రెడ్డి వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయికి వచ్చి సమస్యలపై స్పందిస్తూ, అధికారులతో పాటు పారిశుధ్య కార్మికులకు చేదోడువాదోడుగా నిలిస్తే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుందని ఆయన అన్నారు. ప్రజా సౌకర్యార్థం చేపట్టిన ఈ పారిశుధ్య, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమానికి వేగంగా స్పందించి సహకరించిన జీహెచ్ఎంసీ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఎండనక, వాననక ప్రాణాలు పణంగా పెట్టి శ్రమిస్తున్న జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ప్రేమావతిపేట్ పరిధిలో నెలకొన్న ఇతర ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.



# సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా పస్కా వనపండుగ వేడుకలు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో పస్కా వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక సందేశాలను ఆలకించి, సోదరభావం, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా సామూహిక వనభోజనంలో పాల్గొన్నారు.

వివిధ సంఘాల సభ్యులు, యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన పస్కా వనపండుగ విశ్వాసుల్లో ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

# కొందుర్గ్ గ్రామ పంచాయతీ లోనీ 8,9 వార్డులలో అండర్ డ్రైనేజ పనులు ప్రారంభం



## గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తాం.. కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్...

ఇది కద నిజం: కొందుర్గ్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నిధులతో 8,9 వార్డులలో అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్. ఈ సందర్భంగా రాజేష్ పటేల్ మాట్లాడుతూ 8,9 వార్డులలో వానకాలం వస్తే ఇళ్లల్లోకి మురుగునీరు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వెంటనే గ్రామ పంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభించడం శుభపరిమణం అని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి గ్రామాన్ని అందరిని కలుపుకొని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్, చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ ఆకుల మానయ్య, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, వార్డు సభ్యులు బొజ్జిగారి వాసురి,పోమాల సంజీవ, దుర్గని శ్రీను,శీలం లింగం, నవీన్,శ్రీకాంత్, వెంకటేష్, ముత్యాలు,నాయకులు, గుడిసె పద్మారావు,కరాటే రమేష్, దయ్యాల శ్రీశైలం,తాండ్ర ప్రేమ్, మచ్చేందర్ గౌడ్,కిశోర్,చెన్నయ్య, సచిన్,విష్ణు,నిరంజన్, గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# హరీష్ రావుపై దుష్ప్రచారం

## ఉస్మానియా పోలీస్ స్టేషన్‌లో BRSV ఫిర్యాదు




ఇది కద నిజం,హైదరాబాద్: మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపై కాంగ్రెస్ నేతలు కావాలని ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడుతూ బీ=ూఎ నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిరాధారమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, మహేష్ కుమార్, సామా రామ్మోహన్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో వారిని బయట తిరగనివ్వమని హెచ్చరించారు. ఎంతోకాలంగా మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న హరీష్ రావు ప్రజాదరణను ఓర్వలేకే కాంగ్రెస్ నేతలు ఈ కుట్రకు తెరలేపారని తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ హరీష్ రావు దేవాలయాలలో క్షుద్ర, తాంత్రిక పూజలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు పచ్చి అబద్ధాలు ప్రచారం చేయడాన్ని బీ=ూఎ నాయకులు తీవ్రంగా ఆక్షేపించారు. పుట్టినరోజులు, మొక్కుల వేళ కుటుంబ సమేతంగా గుడికి వెళ్లి ప్రార్థనలు చేయడం సంప్రదాయమని, అలాంటి పవిత్రమైన భక్తిభావాన్ని కూడా స్వార్థ రాజకీయాల కోసం వక్రీకరించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, తమ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న బీఆర్ఎస్ నేతలపై కక్షగట్టి ఇలాంటి 'క్యారెక్టర్ అసాసినేషన్'కు పాల్పడుతోందని ఆరోపించారు. చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ఏ మీడియా మాధ్యమాల ద్వారా ఆరోపణలు చేశారో అదే వేదికలపై కాంగ్రెస్ నేతలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సోషల్ మీడియా, ప్రింట్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల నుండి ఆ వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాపణ చెప్పకుంటే న్యాయస్థానాల్లో సివిల్, క్రిమినల్ పరువు నష్టం దావాలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ=ూఎ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, చాటారి దశరథ్, కాటం శివ, బొల్లు నాగరాజు యాదవ్, కొంపల్లి నరేష్, మిథున్ ప్రసాద్, శ్రీకాంత్, నాగేందర్ రావు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

